

# అధికారుల పనితీరులో మార్పు రావాలి



- స్వచ్ఛ సిద్దిపేటకు అందరూ సహకరించాలి
- వార్డు ఆఫీసర్ల పనితీరు బాగుంటే... వార్డు బాగుంటుంది
- చెట్లను కాపాడండి...నరకవద్దు
- విద్యుత్ కు అంతరాయం కలిగితే 1912 కు ఫోన్ చేయండి

**సిద్దిపేట పవర్**
సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో ఈరోజు మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు గారితో కలిసి వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కౌన్సిల్ సభ్యులు తమ తమ వార్డులోని పలు సమస్యలను గౌరవ ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకరాగ అటువంటి పెండింగ్ పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పరిశీలించాలని అధికారులకు సూచించారు.

**మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..**

మున్సిపల్ అధికారులు శానిటేషన్ పై దృష్టి సారించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో చెత్త విపరీతంగా పేరుకుపోయిందని,పట్టణంలోని బ్లాక్ స్పాట్స్ లను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. దేశ స్థాయిలో సిద్దిపేట పట్టణానికి మంచి గుర్తింపు ఉందని దానికి అందరూ కలిసి కట్టుగా పనిచేసి సిద్దిపేట పేరు దేశ, రాష్ట్ర స్థాయిలో మరింత ప్రావీణ్యం పొందేలా చూడాలని సూచించారు.పట్టణ 2వ వార్డు నర్సాపూర్,15వ వార్డు ఇమాంబాద్, మొదటి వార్డు లింగారెడ్డి పల్లి ,ఇందిరమ్మ కాలనీ లోని పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని సంబందిత అధికారులకు సూచించారు. సిద్దిపేట మున్సిపాలిటీకి నూతనంగా వచ్చినటువంటి 32 మంది వార్డు ఆఫీసర్లతో హరీశ్ రావు మాట్లాడారు.. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి ప్రతివార్డు ఆఫీసర్ చెత్త బండితో తిరగాలని మీరు చేసే పనిని కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలని సూచించారు.వార్డు ఆఫీసర్ల పనితీరు బాగుంటే...వార్డు బాగుంటుందని... వార్డు బాగుంటే పట్టణం బాగుంటుందని అన్నారు.సిద్దిపేట పట్టణానికి మరింత పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టడంలో వార్డు ఆఫీసర్లు ముఖ్య పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారందరికీ హరీశ్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలో ఎలక్ట్రిసిటీ,మున్సిపల్ సిబ్బంది ఇష్టానుసారంగా చెట్లను నరకడంపై అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలో కొన్ని ప్రాంతాలలో చిన్న చిన్న కరెంట్ స్థంబాలు ఉన్నచోట పెద్ద కరెంట్ స్థంబాలు వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెట్లను ఎవరు నరకవద్దని కేవలం కొమ్మలు మాత్రమే ట్రిమ్మింగ్ చేయాలని సూచించారు.పట్టణంలో ఎక్కడైనా కరెంట్ కు అంతరాయం కలిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని చెప్పారు.కేసీఆర్ నగర్ 2 BHK సబ్ స్టేషన్ పనులపై ఆరా తీశారుఇందిరమ్మ కాలనీ బీటీ రోడ్ల పనులు, లింగారెడ్డి పల్లి బ్రిడ్జి పనులలో జాప్యం ఎందుకు జరుగుతుంది అని R& B అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే 3 రోజులలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దిపేట పాత బస్టాండ్ నుంచి మెదక్ రోడ్డు మరియు కరీంనగర్ రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లైట్ లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.సిద్దిపేట పట్టణంలో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మరియు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల మధ్యలో మాత్రమే పట్టణ ప్రజలకు మంచి నీరును పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు.వేసవికాలంలో పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నటువంటి మంచినీటి వాటర్ ట్యాంక్ ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. పట్టణంలోని ఔటర్ రింగ్ రోడ్డులో గుండా ఏర్పాటు చేసినటువంటి రింగ్ మెయిన్ పనులని గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిద్దిపేట మున్సిపాలిటీ పన్నులు వసూలు చేయడంలో ఎప్పుడు ముందు ఉండాలని అన్నారు. వార్డు ఆఫీసర్లు ప్రతి పనిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.పట్టణంలోని స్మశాన వాటికలో డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారని కొంతమంది కౌన్సిలర్లు హరీశ్ రావు దృష్టికి తీసుకరగా వెంటనే వారితో మున్సిపల్ చైర్పర్సన్ గారికి, మున్సిపల్ కమిషనర్ మాట్లాడి సమస్యను తీర్చాలని అన్నారు.ప్రతిరోజు పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ కమిషనర్ పట్టణ కౌన్సిలర్లు చెత్త బండితో తిరగాలని అన్నారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, కోఅప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పోలీసు,ఎలాక్ట్రిసిపాల్గొన్నారు.

## కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు

**సిద్దిపేట పవర్** బుధవారం పొన్నాల వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 వ జయంతి వేడుకలలో డిఆర్ఓ, వీరశైవ, లింగాయత్ సంఘాలతో కలిసి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆయన కాలంలోనే కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమ సమాజం కోరకు సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వర జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగ...





## ప్రపంచ కార్మికులకు, శ్రమైక జీవులకు మే డే శుభాకాంక్షలు



**సిద్దిపేట పవర్** మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులకు,శ్రమైక జీవులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా మే డే జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆర్టీసీ డ్రైవర్లకు , కండక్టర్లకు వారి సంక్షేమం ,హమాలీ వర్కర్స్ ఇతర కార్మిక లోకం సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రపంచం మనుగడ సాధిస్తోంది అంటే అందుకు కారణం పునాది వేస్తున్న కార్మిక, కర్షక లోకమేనని వారి సేవలే లేకపోతే ప్రపంచం స్తంభించిపోతుందని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కార్మిక లోకానికి ఆయన మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## 365 బి జాతీయ రహదారి అలైన్మెంట్ మార్పు కు కేంద్రం అంగీకారం

**సిద్దిపేట పవర్** 365 బి జాతీయ రహదారి అలైన్మెంట్ మార్పు కు కేంద్రం అంగీకరించిందంటే అది పూర్తిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషి ఫలితమేనని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. పాత అలైన్మెంట్ ద్వారా దుద్దెడ, ఎన్సల్లి న్యన్ పల్లి, తడకపల్లి, మర్పడగ, బూరుగుపల్లి, ఖమ్మం పల్లి, చిన్న గుండవెల్లి, పుల్లూరు, మల్యాల గ్రామస్తులు తమ భూములు కోల్పోతున్నారని ఎంపీ రఘునాథన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్ తీసుకు వెళ్లారని తెలిపారు. స్పందించిన జాతీయ రహదారుల కార్యదర్శి ఉమా శంకర్ ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రైతుల భూములకు ఎలాంటి నష్టం లేకుండా రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసే మార్గాన్ని ప్రతిపాదించారని తెలిపారు. గతంలో చేసిన సర్వేను తాత్కాలికంగా నిలిపివేసారన్నారు. అనంతరం అన్ని గ్రామాల రైతులతో కలిసి ప్రెస్ క్లబ్ నుండి గాంధీ వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీ రఘు నందన్ రావు చిత్రపటానికి బాలాభిషేకం చేశారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బాసం గారి వెంకట్, వేణుగోపాల్, గుండ్ల జనార్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంపై అవగాహన

**సిద్దిపేట పవర్** బుదవారం జగదేవ్ పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గల గవర్నమెంట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమాలకి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునిఒక సంవత్సరం పాటు భూ సమస్యలు, రైతులు పట్టెదార్లు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 4 జనవరి 2025 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందిరికార్డు సవరణ ఇరు వర్గాల వారికి నోటీస్ ఇచ్చి ఇద్దరి డాక్యుమెంట్ వెరిఫై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రెండు నెలల కాలవ్యవధిలో పరిష్కారం చెయ్యాలని ఈ చట్టం లో ఉందిసాదా బైనమా, తెల్ల కాగితం మీద కొనుగోలు చేసిన వాటిని సైతం కబ్జా లో ఉన్నవారికి 12 సంవత్సరాలు కాస్తులో ఉన్నట్లయితే వారందరూ హక్కు కల్పించాలని చట్టంలో ఉందిభూమీ హద్దులు వల్ల వివాదాలు జరుగుతున్నాయి కావున సర్వే



సంబంధించిన వివాదాలు తలెత్తకుండా సమస్యలు అదిగమించడానికి భూమికి సంబంధించిన విస్తీర్ణం లేటెస్ట్ టెక్నాలజీ తో GPS తో భూ దార్ కార్డ్ ఇవ్వడం జరుగుతుందివారసత్వ భూములు కుటుంబాలలో కలహాలు జరుగుతాయని అందరి వారసులను నోటిస్ ఇచ్చి పిలిపించి మ్యుటేషన్ పద్ధతిలో నెల రోజుల పరిష్కారం. వారసత్వ నెల రోజుల్లో పిలిపించి మ్యుటేషన్ వ్యవస్థఅప్పీల్ వ్యవస్థ రెండంచల అప్పీల్ వ్యవస్థ జిల్లా స్థాయిలో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారుపాలన పారదర్శకంగా ఉండాలంటే రికార్డులు ప్రజలకి అప్లై చేసుకుంటే సర్టిఫై కాఫీ నిర్ణీత కాలంలో డాక్యుమెంట్ అందజేయాలని ఈ చట్టంలో ఉంది.



## తొలి ప్రయత్నం లోనే జడ్జిగా విజయం సాధించిన సిద్దిపేట జిల్లాకు చెందిన చెందిన మల్యాల సాహితి...

**సిద్దిపేట పవర్** నంగునూరు మండల మండల కేంద్రానికి చెందిన మల్యాల అన్నపూర్ణరాజు దంపతుల పెద్ద కూతురు మల్యాల సాహితీ మొదటి ప్రయత్నంలోనే జడ్జ్ గా విజయం సాధించింది . బెంగళూరు రేవా యూనివర్సిటీలో లావిద్య పూర్తి చేసుకుని ఇటీవల విడుదల చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జ్ నోటిఫికేషన్ విడుదల కావడంతో దరఖాస్తు చేసుకొని వివిధ దశలో జరిగిన ప్రక్రియలో విజయం సాధించారు..